ఆకాశవాణి హైదరాబాద్ విభాగం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.06.2025 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నిజామాబాద్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ఈ నెల 29న కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రారంభిస్తారు.
2. గోల్కొండ బోనాలు ఈ రోజు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
3. ఈ రోజు అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పాటిస్తున్నారు.
4. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉన్నాయి. జూరాల జలశయానికి పెద్ద ఎత్తున నీరు చేరుతుంది.

-------------------------------

**హోం మినిస్టర్**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈ నెల 29న నిజామాబాద్ లో పర్యటించనున్నారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర BJP అధ్యక్షులు G కిషన్ రెడ్డి ఈ ఉదయం నిజామాబాద్ లోని పసుపు బోర్డు సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. పసుపు బోర్డును అమిత్ షా లాంఛనంగా ప్రారంభిస్తారనీ, బోర్డు లోగోను విడుదల చేసి, రైతు సభలో ప్రసంగిస్తారనీ చెప్పారు. బోర్డు ప్రారంభం తర్వాత కేంద్ర మంత్రులు అమిత్ షా, పీయూష్ గోయల్ ఇతర మంత్రులు, అధికారులు కలిసి తదుపరి కార్యాచరణపై చర్చలు జరపుటారని తెలిపారు. పసుపు బోర్డుతో ప్రయోజనం పొందేలా, రైతులంతా సమన్వయంతో కార్యాచరణను రూపొందించుకోవాలని కిషన్ రెడ్డి సూచించారు. దేశవ్యాప్తంగా పసుపు బోర్డు కార్యకలాపాలకు కేంద్రంగా నిజామాబాద్‌లో బోర్డు జాతీయ కార్యలయం ఏర్పాటు కానుందన్నారు.

-------- బైట్ కిషన్ రెడ్డి ---------

ఈ బోర్డు చైర్మన్‌గా నిజామాబాద్‌కు చెందిన రైతుబిడ్డ నియమితులు కావడం అభినందనీయం అన్నారు. పసుపు ధరలు పెరిగేలా, వ్యాల్యూ యాడెడ్ ఉత్పత్తుల అభివృద్ధితో ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతకు ముందు, సంవిదానా హత్యా దివస్ కార్యక్రమలో భాగంగా నిజామాబాద్ లో ఒక ఎగ్జిబిషన్ ను కేంద్ర మంత్రి ప్రారంభించారు.

**MSL/పీటీసీ/నిజామాబాద్**

---------------------

**Pending Bills clearance:**

చాలా రోజులుగా పెండింగులో ఉన్న మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ఒకేసారి క్లియర్ చేసి నిధులను విడుదల చేసింది. 180 కోట్ల రూపాయకుపైగా పెండింగు బిల్లులను ఆమోదించటం వల్ల, 26 వేల మందిపైగా ఉద్యోగులు, పింఛనుదారులకు ఊరట లభించిందని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ఈ బిల్లులలలో గత ప్రభుత్వంలో పెండింగులో ఉన్న బిల్లులుకూడా ఉన్నాయని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఒకవైపు, లెక్కకు మించిన సంక్షేమ పథకాలు మరోవైపు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులకు ప్రాధాన్యం ఇచ్చి విడుదల చేసినట్లు తెలిపారు.

**MSL**

--------------------

**మన్ కీ బాత్**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈనెల 29 ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 123వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, కేంద్ర

సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్‌లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

------------------------------

**ఎన్వీఎస్ ఎస్**

రాష్ట్రంలో అధికార విపక్షాలు కాంగ్రెస్,బీఆర్ ఎస్ కుమ్మక్కు కావడం వల్లే అవినీతి ఆరోపణల కేసులు తేలడం లేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. కాళేశ్వరం,ఫోన్ ట్యాపింగ్ కేసులను సీబీఐ తో దర్యాప్తు జరిపించాలని ఆయన ఈ రోజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి వ్యవహారంపై చర్చకు అప్పటి ముఖ్యమంత్రి చంద్రశేఖరరావును శాసనసభ సమావేశాలకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానిస్తున్నారు తప్ప అంతకు మించి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించారు. రాష్ట్రం ఏర్పడి పదేళ్లయినప్పటికీ, కృష్ణ,గోదావరిపై ప్రాజెక్టులు పూర్తి చేయకపోవడం వల్ల రాష్ట్రానిక తీరని నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు.

ప్రెస్ నోట్

-----------------------

**ఎస్ కౌంటర్**

చత్తీస్ గడ్ లోని అబూజ్ మడ్ ప్రాంతం కోకామెటా పరిధిలో గత రాత్రి జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు మరణించారు. నిఘా వర్గాలు అందించిన సమాచారం మేరకు ఆ రాష్ట్ర టాస్క్ ఫోర్స్, జిల్లా రిజర్వ్ గార్డ్ గాలింపు చర్యలు చేపట్టాయి. భద్రతా దళాలు సంఘటన ప్రాంతం నుంచి ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నాయి. దట్టమైన అడవుల్లో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

**MSM**

-------------------------------------

**బోనాలు**

ఆషాఢ బోనాలు ఈరోజు హైదరాబాద్ గోల్కొండ కోటలో ప్రారంభమయ్యాయి. అందుకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. గోల్కొండ జగదాంబిక అమ్మవారికి తొలి బోనం సమర్పించిన తరువాత వచ్చే నెల 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో, 21న లాల్ దర్వాజలో బోనాల ఉత్సవాలు జరుగుతాయి. 24న బోనాల ఉత్సవాలు ముగుస్తాయి. కాగా, బోనాల ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండగను జంట నగరాల్లో ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం 20 కోట్ల రూపాయలు విడుదల చేసిందని తెలియజేశారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి భద్రతా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి పోలీస్ అధికారులను ఆదేశించారు.

డెస్క్

---------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**----------------------------**

మాదక-లీడ్

ఈ రోజు మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం పాటిస్తున్నారు. ఈసందర్భంగా అవగాహనా సదస్సులు సమావేశాలు నిర్వహిస్తున్నారు.

మారకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి పిలుపునిచ్చారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈ రోజు నిర్వహించిన మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీలో

ఆయన పాల్గొన్నారు. మాదకద్రవ్యాల బారిన పడి యువత జీవితాలనునాశనం చేసుకుంటోందని ఆందోళన వ్యక్తం చేశారు.

**బైట్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి**

జిల్లా కలక్టర్ విజయేంద్రబోయి మాట్లాడుతూ, మారకద్రవ్యాలను విక్రయం, వినియోగం చట్టరీత్యా నేరమని, అలా చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

పీటీసీ...మహబూబ్ నగర్

----------------------

**మాదక ద్రవ్యాలు...వనపర్తి**

వనపర్తి జిల్లాను మాదక రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రావ్యల దుర్వినియోగం,అక్రమరవాణా గురించి సమాచారం అందితే 1908 నంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

------------- **బైట్** ------------

**పీటీసీ/వనపర్తి**

---------------------

**మాదక ద్రవ్యాలు - సీతక్క**

ములుగులోని తంగెడు మైదానంలో జరిగిన అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ సందర్భంగా ఏర్పాటైన అవగాహన సదస్సుకు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.....

------------ **సీతక్క** --------

**పీటీసీ/ములుగు**

-------------------------

**మాదక ద్రవ్యాలు –నల్గొడ**

నల్గొండలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. విద్యార్థులు, యువతతో ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాల రవాణా, వినియోగంపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ తదితరులు పాల్గొన్నారు.

**పీటీసీ/నల్గొండ**

--------------------

**మాదక ద్రవ్యాలు – వరంగల్**

మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వరంగల్ లో మహిళా శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ స్నేహ శబరీష్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**పీటీసీ/వరంగల్**

-----------------------

**మాదక ద్రవ్యాలు – సిద్దపేట**

సిద్దిపేటలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీని కలెక్టర్ కె. హైమావతి, సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ప్రారంభించారు. యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా అగాహన పెంచడమే ఈ ర్యాలీ ఉద్దేశమని అన్నారు.

**పీటీసీ/సిద్దిపేట**

-------------------------------

**మహబూబాబాద్ – మాదక ద్రవ్యాలు**

మహబూబాబాద్ లో మాదక ద్రవ్యాల వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్  అద్వైత్ కుమార్ సింగ్ జెండా ఊపి దీన్ని ప్రారంభించారు. యువత మాదక ద్రవ్యాలకు లోనవకుండా పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు.

**పీటీసీ/మహబూబాబాద్**

---------------------------

వాతావరణం

రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉన్నాయి. అనేక జిల్లాల్లో గత రాత్రి నుంచి వర్షాలు పడుతున్నాయి. జూరాల ప్రాజెక్టుకు వరదనీరు పెరుగుతోంది. అక్కడి నుంచి శ్రీశైలం జలాశయంలోకి లక్షా క్ష 7వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. డ్యామ్ పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 865 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215TMCలు కాగా 111 TMCల నీరు నిల్వ ఉంది. జూరాల నుండి 15 గేట్లు ఎత్తి నీటి విడుదల కొనసాగుతుండటం, రాబోయే రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో వరద పెరిగే అవకాశం ఉంది.

**పీటీసీ/నాగర్ కర్నూలు/డెస్క్**

----------------------------

**CLOSING**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.

---------------------------